# కల్యాణలక్ష్మి ఎమ్మెల్యేల సమ్మతితో

వీసీలో మండలాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రవి నాయక్

• కలెక్టర్ జి.రవినాయక్

మహబూబ్‌నగర్, డిసెంబర్ 21: కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు అర్హత ఉన్న దరఖాస్తులన్నింటికీ సంబంధిత ఎమ్మెల్యేల నుంచి సమ్మతి తీసుకుని చెక్కులను సిద్ధం చేయాలని కలెక్టర్ జి.రవినాయక్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన గురువారం మండల అధికారులతో వీసీలో మాట్లాడారు. పలుఅంశాలపై మాట్లాడారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని, అక్రమ రవాణా జరిమానాలను తక్షణమే డీడీల రూపంలో చెల్లించాలని ఆదేశించారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, జాప్యం లేకుండా పరిష్కరించాలన్నారు. వివిధ రకాల ధ్రువపత్రాల కోసం వచ్చిన దరఖాస్తులను తహసీల్దార్లు త్వరగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ దరఖాస్తులు 60 రోజులకు మించి పెండింగ్‌లో ఉన్న వాటిపై దృష్టి సారించి, చెక్కుల పంపిణీకి చర్యలు చేపట్టాలన్నారు. ఆధార్ అప్‌డేట్ కోసం ప్రజలు ఆధార్ సెంటర్ల చుట్టూ తిరుగుతున్నందున తాసీల్దార్లు వారి పరిధిలోని డీలర్లతో సమావేశం నిర్వహించి, దీనిపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. తక్షణమే ఈకేవైసీ చేయించుకోవాల్సిన అవసరం లేదన్న విషయాలను వారికి తెలియజేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా అందిన అన్ని రకాల ఫారాలను ఈనెల 25 నాటికి పరిష్కరించాలని, ముఖ్యంగా ఇప్పటి వరకు ప్రక్రియ మొదలుపెట్టని ఫారాలపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈనెల 23న ఈఆర్వోలు, ఏఈఆర్వోలకు ఎన్నికలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున తప్పనిసరిగా అందరూ హాజరుకావాలని తెలిపారు. అలాగే రెవెన్యూతోపాటు పలు అంశాలపై సమీక్షించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, హౌసింగ్ ఈఈ వైద్యం భాస్కర్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కిషన్, సెక్షన్ల సూపరింటెండెంట్లు తదితరులు ఉన్నారు.

## ఆదర్శంగా ముందుకు సాగండి

• స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

కొనగట్టుపల్లి గ్రామస్తులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

హన్వాడ, డిసెంబర్ 21: ప్రతి విషయంలో అందరికీ ఆదర్శంగా ఉండేలా ముందుకు సాగాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కొనగట్టుపల్లి గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ ఉత్తమ అవార్డుకు ఎంపికైన కొనగట్టుపల్లి ముున్ముందు మరిన్ని అవార్డులను సొంతం చేసుకునేలా ముందుకుసాగాలని సూచించారు. గ్రామంలో పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, పల్లె ప్రకృతివనంతోపాటు పలు అంశాలను ప్రత్యేకంగా పరిశీలించి అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజు, సర్పంచ్ మానస, జెడ్పీటీసీ విజయనిర్మల, ఈవోపీఆర్డీ వెంకట్‌రెడ్డి ఉన్నారు.

## నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

మహబూబ్‌నగర్‌టౌన్, డిసెంబర్ 21: మహబూబ్‌నగర్ పురపాలక కౌన్సిల్ సమావేశం శుక్రవారం నిర్వహించనున్నారు. మున్సిపల్ చైర్మన్ కేసీ.నర్సింహులు అధ్యక్షతన మధ్యాహ్నం 3గంటలకు ఈ సమావేశం ఆరంభంకానున్నదని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సిల్ సభ్యులు సకాలంలో సమావేశానికి హాజరుకావాలని కోరారు.

## దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట టౌన్, డిసెంబర్ 21: 2024-25 విద్యా సంవత్సరానికి గానూ 5వ తరగతి, ఇంటర్మీడియెట్ సీవోఈ కళాశాలలో ప్రథమ సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గు రుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయకర్త దేవసేన గురువారం ప్రకటన లో తెలిపారు. 5వ తరగతిలో ప్రవేశాల కోసం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు జనవరి 6వ తేదీలోపు http:// tswreis. ac.in వెబ్‌సైట్‌లో రూ.100 రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంటర్మీడియెట్ సీవోఈ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో చేరేందుకు జనవరి 15 లోగా రూ.200 రుసుము చెల్లింపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## 3గంటలకే పాఠశాలకు తాళం

కోయిలకొండ, డిసెంబర్ 21 : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు మధ్యాహ్నం 3గంటల వరకే నిర్వహిస్తున్నారు. గురువారం ఎంఈవో తనిఖీ చేయడంతో వెలుగుచూసింది. మండలంలోని ఎల్లారెడ్డిపల్లి పంచాయతీ వాల్యానాయక్ తండా ప్రభుత్వ పాఠశాలను ఎంఈవో లక్ష్మణ్‌సింగ్ గురువారం మధ్యాహ్నం తనిఖీ చేశారు. అప్పటికే పాఠశాలకు తాళం వేసి వెళ్లిపోయారు. దీంతో ఎంఈవో ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత ఉపాధ్యాయునికి మెమో జారీ చేశామని సీఆర్పీ హరీశ్ తెలిపారు.

## కురుమూర్తి సన్నిధిలో చిట్టెం

స్వామివారికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం

మక్తల్ టౌన్, డిసెంబర్ 21 : మక్తల్‌లోని కాట్రేపల్లి రోడ్డులో వెలిసిన కురుమూర్తి స్వామి ఆలయంలో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మో హన్‌రెడ్డి గురువారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమీపంలోని కాట్రేపల్లి రోడ్డులో కురుమూర్తిస్వామి ఆలయంలో నిర్వహించిన చతుర్థ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ప్రతిఒక్కరూ దైవచింతన అలవర్చుకున్నప్పుడే మానవ జీవితానికి సార్థకత లభిస్తుందని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి ప్రకారంగా ప్రతి మనిషి పుట్టుక నుంచి వచ్చే వరకు సాంప్రదాయాలను హిందూ ఆలయాలను గౌరవించినప్పుడే మనిషి జీవితానికి సార్థకత లభిస్తుందన్నారు. అనంతరం పూజారులు కురుమయ్య హనుమంతు మాజీ ఎమ్మెల్యే చిట్టెంను శాలువాతో సన్మానించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు.

## రేపు ముక్కోటి ఏకాదశి

జడ్చర్ల, డిసెంబర్ 21 : ఈనెల 23వ తేదీన ముక్కోటి ఏకాదశిని నిర్వహించనున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా మండలంలోని లక్ష్మీచెన్నకేశవస్వామి, లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులకు ఉత్తరద్వార దర్శనం కల్పించనున్నారు. ఈ సందర్భంగా జడ్చర్ల మండలం గంగాపూర్ లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో తెల్లవారుజామున 5గంటల నుంచి ఉత్తద్వారమున స్వామివారి దర్శనం, రాత్రి 7:30గంటలకు గరుడవాహన సేవ నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో తెలిపారు. అదేవిధంగా జడ్చర్లలోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శనివారం తెల్లవారుజామున 3 గంటలకు స్వామివారి దివ్యభవ్య పల్లకీ మహోత్సవం నిర్వహించనున్నారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఉత్తద్వారమున భక్తులకు స్వామివారి దర్శనం కల్పించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త నరహరి భీంజేనాచార్యులు తెలిపారు.

## సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

కృష్ణ, డిసెంబర్ 21 : మండలంలోని గుడెబల్లూర్‌లో గురువారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ మహదేవమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అంతర్గత రోడ్డు నిర్మాణానికి వెంకటేశ్వర స్వామి వారి ఉద్దాల గుడి నుంచి కాలనీరోడ్డు వరకు 15వ ఆర్థిక సంఘం నిధులతో సీసీరోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కౌకుంట్లలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), డిసెంబర్ 21 : ఈనెల 24న ఆదివారం కౌకుంట్లలో మండలానికి చెందిన కల్యాణలక్ష్మి చెక్కులు, అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నూతన దుస్తులు క్రిస్టియన్లకు క్రిస్మస్ కానుకగా పంపిణీ చేయనున్నట్లు తాసీల్దార్ ఎల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని పేర్కొన్నారు.

## 24 నుంచి నియోజకవర్గ స్థాయి పోటీలు

మక్తల్ టౌన్, డిసెంబర్ 21 : మక్తల్ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 24 నుంచి మక్తల్ నియోజకవర్గస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు బి.గోపాలం అన్నారు. గురువారం మక్తల్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఈనెల 24, 25 తేదీల్లో మక్తల్, ఊట్కూరు నర్వ అమరచింత ఆత్మకూర్ మండలాల యువకులకు నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 24న ఉదయం 10గంటలకు స్థానిక ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభిస్తామన్నారు. 23న సాయంకాలం 5 గంటల్లోపు రూ.500 ఎంట్రీ ఫీజు చెల్లించి, తమ జట్టు పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 6301309561, 9010207894, 9666855965 నెంబర్లను సంప్రదించాలన్నారు. సమావేశంలో పీఈటీలు రమేశ్, రాఘవేందర్, అమ్రేశ్, రాకేశ్ పాల్గొన్నారు.

## 'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో

నవాబ్‌పేట, డిసెంబర్ 21 : పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని, లేదంటే సంబంధిత ఉపాధ్యాయులపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఎంఈవో రాజునాయక్ పేర్కొన్నారు. మండలంలోని చౌడూర్, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఆయన గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, విద్యాప్రమాణాలు, ఉపాధ్యాయుల పనితీరు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సమీక్షా సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులకు ప్రణాళికా బద్ధంగా ప్రత్యేక తరగతులు నిర్వహించి, వారిని ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రమాకాంత్, సీఆర్పీ జనార్దన్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## కల్యాణ మండపం ప్రారంభం

ధన్వాడ, డిసెంబర్ 21: ధన్వాడ మండలంలోని గున్ముక్లలో కడపరాయ స్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం గ్రామ సర్పంచ్ చంద్రప్ప, ఎంపీటీసీ సుధీర్‌కుమార్‌రావు కల్యాణమండపాన్ని ప్రారంభించారు. సోమవారం నిర్వహించే స్వామి వారి రథోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, బాలయ్యగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, కృష్ణయ్య, గౌని శ్రీనివాసులు, నరహరి, వెంకటస్వామి, బాల్‌రెడ్డి, రమేశ్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా కబడ్డీ, సాఫ్ట్ బాల్ జట్లు

మహబూబ్‌నగర్‌టౌన్, డిసెంబర్ 21: హన్మకొండలో నేటి నుంచి నిర్వహించనున్న కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు, అలాగే నిర్మల్ జిల్లాలో నేటి నుంచి జరగనున్న సాఫ్ట్‌బాల్ టోర్నీలో పాల్గొనేందుకు జిల్లా బాలికల జట్లు తరలివెళ్లాయి. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జట్టు క్రీడాకారులను ఎస్‌జీఎఫ్ సెక్రటరీ రమేశ్‌బాబు అభినందించారు. టోర్నీలో విజేతగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలో పలకలు పంపిణీ

దామరగిద్ద, డిసెంబర్ 21: మండల కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు మండల కేంద్రానికి చెందిన పెద్దింటి పెద్ద వెంకటప్ప 40పలకలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను అంగన్‌వాడీ టీచర్లు, ఎంపీపీ బక్క నర్సప్ప అభినందించారు. కార్యక్రమంలో యువకులు జోషి, హన్మంతు, లక్ష్మణ్, ఆనంద్, భీంశప్ప, వెంకటప్ప, మాణిక్యప్ప, తిమ్మప్ప పాల్గొన్నారు.

విద్యాశాఖ కార్యదర్శిని కలిసిన

## పీయూ ఉప కులపతి

పాలమూరు, డిసెంబర్ 21: నూతన రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం నియమితులైన సందర్భంగా ఆయనను, గురువారం హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో పాలమూరు విశ్వ విద్యాలయ ఉప కులపతి ఎల్.బి.లక్ష్మీకాంత్‌రాథోడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలపై అవగాహన ఉండాలి

భూత్పూర్, డిసెంబర్ 21 : ప్రభుత్వ పథకాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నోడలాఫీసర్ రమేశ్‌బాబు కోరారు. గురువారం కొత్తమొల్గర, కప్పెట గ్రామాల్లో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ఆయా గ్రామాల్లో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్‌ల ద్వారా అమలు చేస్తున్న బీమా పథకం గురించి తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌వో అయూబ్‌ఖాన్, సర్పంచులు వెంకటమ్మ, వేణుగోపాలాచారి, ఉపసర్పంచ్ మురళీ, ఏఎన్‌ఎంలు విజయ, లీలమ్మ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

హాకీ అసోసియేషన్

## రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్‌టౌన్, డిసెంబర్ 21: రాష్ట్ర హాకీ అసోసియేషన్‌లో జిల్లావాసులకు చోటు లభించింది. గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జిల్లాకు చెందిన గోటూరి శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శిగా కుమార్, ఈసీ మెంబర్‌గా ఈశ్వరమ్మ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు జగన్‌మోహన్‌గౌడ్, వేణుగోపాల్, రమేశ్‌బాబు, నిరంజన్ తదితరులు అభినందించారు.

## జాతీయ వాలీబాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

రాజాపూర్, డిసెంబర్ 21 : ఈనెల 22 నుంచి 27వ తేదీ వరకు ఒడిశా రాష్ట్రం కటక్‌లో జరగనున్న అండర్ 14 విభాగం జాతీయ వాలీబాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరఫున ఆడేందుకు రంగారెడ్డిగూడ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జే.శివ ఎంపికయ్యాడు. గురువారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రఘునాథ్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థి శివ, పీఈటీలను ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొంటున్న సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు తుల్జానాయక్, లక్ష్మి ఆనందం వ్యక్తం చేశారు.

# దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

జావెలిన్ త్రోలో పాల్గొన్న దివ్యాంగురాలు

నారాయణపేట టౌన్, డిసెంబర్ 21: దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని డీడబ్ల్యూవో వేణుగోపాల్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని మినీ స్టేడియంలో గురువారం దివ్యాంగులకు క్యారమ్స్, చెస్, రన్నింగ్, షాట్‌పుట్, జావెలిన్‌త్రో పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి శుక్రవారం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో జరిగే కార్యక్రమంలో బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సీడీపీవో శ్రీలత, ఎఫ్ఆర్వో సాయి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రజతోత్సవం

నవాబ్‌పేట, డిసెంబర్ 21 : మండలంలోని కొల్లూరు గ్రామ శివారులో వెలసిన చిన్మయస్వామి నిత్యపూజా రజతోత్సవ వేడుకలను గురువారం భక్తులు, గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో గోమాతకు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సౌజన్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్‌నాయక్, నాయకులు రఘు, కృష్ణారెడ్డి, రఘుగౌడ్ పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపుల తనిఖీ

కోస్గి, డిసెంబర్ 21: కోస్గి పట్టణంలోని పలు ఫర్టిలైజర్ షాపులను జిల్లా వ్యవసాయ అధికారి జాన్‌సుధాకర్ తనిఖీ చేశారు. గురువారం పట్టణంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను మండల ఏవో రామకృష్ణతో కలిసి తనిఖీ చేశారు. అనంతరం యాసంగి పంట నమో దు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

నారాయణపేట, డిసెంబర్ 21: విద్యార్థులు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ కతలప్ప అన్నారు. గురువారం పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఈవ్ టీజింగ్, గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్, అమ్మాయిలపై వేధింపులు, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, సెల్‌ఫోన్ వినియోగంతో అనర్థాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్‌గౌడ్, శేఖర్ పాల్గొన్నారు.

## దుప్పట్లు పంపిణీ

జడ్చర్లటౌన్, డిసెంబర్ 21 : చలికాలం దృష్ట్యా అనాథ వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నాయకుడు హఫీజ్ ఉర్ రహమాన్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని హౌసింగ్‌బోర్డుకాలనీలోని వృద్ధాశ్రమం, రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్‌లో అనాథ వృద్ధులకు దుప్పట్లను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు భరత్‌కుమార్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శేఖర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## గడువు పెంపు

మహబూబ్‌నగర్, డిసెంబర్ 21 : ఆహారభద్రత కార్డు లబ్ధిదారుల కోసం ఆధార్ అథెంటికేషన్ చేసుకునే తేదీని ప్రభుత్వం మూడు నెలలు పొడిగించినట్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందని, మార్చి 31, 2024 వరకు గడుపును పెంచినట్లు ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

# పట్టుదలతో చదవాలి

మాట్లాడుతున్న సైకాలజిస్ట్ బూర్గుల రాధాకృష్ణ రావు

జడ్చర్లటౌన్, డిసెంబర్ 21 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధన కోసం పట్టుదలతోపాటు కృషి చేయాల్సినవసరం ఉందని ప్రముఖ సైకాలజిస్ట్ బూర్గుల రాధాకృష్ణారావు అన్నారు. గురువారం బాదేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 280 మంది విద్యార్థులకు ప్రేరణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సైకాలజిస్ట్ బూర్గుల రాధాకృష్ణ రావు పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. తరగతిగదుల్లో ఉపాధ్యాయులు 10శాతం బోధిస్తే విద్యార్థులు మాత్రం 90శాతం ఇష్టంగా చదవాలన్నారు. లక్ష్యాన్ని ముందుగా నిర్ణయించుకుని సాధన చేయాలన్నారు. తల్లిదండ్రులు గర్వపడేలా ఉత్తమంగా తయారుకావాలన్నారు. కార్యక్రమంలో పాఠశా ల జీహెచ్‌ఎం చంద్రకళ, ఉపాధ్యాయులు రఘు, సునీల్, అబ్దుల్‌అలీం, శంకర్‌బాబు, ఇబ్రహీం, గోపాల్, కృష్ణవేణి, కృష్ణయ్య, చంద్రకళ, సుధాకర్, జంగయ్య, శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు లేబర్‌కార్డులు

గండీడ్, డిసెంబర్ 21 : భవన నిర్మాణ కార్మికులు లేబర్‌కార్డులు తప్పనిసరిగా తీసుకోవాలని అసిస్టెంట్ లేబర్ అధికారి అల్తాఫ్ అన్నారు. మండలంలోని సల్కర్‌పేటలో 15రోజులుగా నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో మేస్త్రీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతిఒక్క కార్మికుడు లేబర్ కార్డు తీసుకుని, ప్రయోజనాలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఐదేండ్లకు ఒకసారి కార్డు రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. అనంతరం భవన నిర్మాణ కార్మికుల సంఘం మండల కార్యదర్శి పకీరయ్య మాట్లాడుతూ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్, డీడీవై-జీకేవై వారి సహకారంతో యువకులకు అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ కోర్సులో మూడు నెలల ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు ఉచిత భోజనం, వసతి కల్పిస్తామని, శిక్షణ అనంతరం సర్టిఫికెట్‌తో పాటు ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగం కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఏసీ అసిస్టెంట్ డైరెక్టర్ నిజలింగప్ప, సిబ్బంది నిషత్ పాతీమా, అంబు, భవన నిర్మాణ కార్మికుల ముఖ్య కార్యదర్శి పకీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాటు కాల్వ పూడ్చివేత..

జాతీయ రహదారి పక్కన మట్టిని పోసి పూడుస్తున్న కాల్వ

మూసాపేట, డిసెంబర్ 21 : మండలంలోని సంకలమద్ది, కొమిరెడ్డిపల్లి గ్రామాల శివారుల్లో ఉన్న పాటు కాల్వను కొందరు వ్యక్తులు ఇష్టానుసారంగా పూడ్చివేస్తున్నారు. జాతీయ రహదారి పక్కనే ఉండడంతో కాల్వ అవతలి వైపు ఉన్న భూ యజమానులు తమ భూమి, ఆస్తుల విలువను పెంచుకోవడం కోసం చెరువులకు వరద నీరు వెళ్లాల్సిన పాటు కాల్వను మట్టితో పూడ్చి వేస్తున్నారు. సంకలమద్ది శివారులోని రామస్వామి గుట్ట, పలుగు గుట్ట, పెద్దగట్టులు, పై భాగంలో ఉన్న భూముల్లో కురిసిన వర్షాలకు వరద వచ్చినప్పుడు దిగువన ఉన్న కొమిరెడ్డిపల్లి గ్రామ చెరువులకు వరద వెళ్తుంది. నిజాం కాలంలో చెరువులతోపాటు, గొలుసుకట్టు కాల్వలను ఏర్పాటు చేశారు. సంకలమద్ది గ్రామ శివారు నుం చి వచ్చే వరద జాతీయ రహదారి పక్కన ఉన్న కాల్వ ద్వారా చెరువులకు వెళ్లకుండా ఓ హోటల్, పెట్రోల్ పంపుల వద్ద ఉన్న కాల్వలలో మట్టిని పోసి పూడ్చి ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నట్లు స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. కాల్వపై భాగంలోనే గతంలో చిన్నపాటి చెక్ డ్యాంను కూడా నిర్మాణం చేశారు. గతంలో పెట్రోల్ పంపు, హోటల్ నిర్మాణ సమయంలోనే నిర్మాణాల పేరుతో కాల్వను సగం పూడ్చారని, ఇప్పుడు కూడా మట్టిని పోసి ఉన్న కాల్వను కూడా పూడ్చేస్తున్నారని, కాల్వను పూడ్చడంతో పై నుంచి వచ్చే వరద రాదని, చెరువులకు వరద రాకపోవడంతో చెరువులు నిండవని స్థానిక రైతులు వాపోతున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి పాటు కాల్వ పూడ్చివేతను నిలిపివేయాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Kavali Daniel S/o David Kavali, age 37 years, Occ: Business, R/o H.No. 13-3-1087/124, Indiranagar, Jiyaguda, Asif Nagar, Karvan Sahu, Hyderabad. **Applicant/Borrower**, Kavali Sandhya W/o Kavali Daniel, age 31 years, Occ: Housewife, R/o H.No.13-3-1087/124, Indiranagar, Jiyaguda, Asif Nagar, Karvan Sahu, Hyderabad. **Co-Borrowers/Prop. Holdrs** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

**SCHEDULE OF THE PROPERTY**

Open residential plot bearing plot No.133. admeasuring 133.33 Sq. Yrds., out of Sy.No.204, 205, 211, 198, 199 & 201 situated at CC Kunta village shivara, Jadcherla mandal, Mahabubnagar Dist., which is bounded as under: **East:** Plot No.124, **West:** 25 Ft Road, **North:** Plot No.132, **South:** Plot No. 134

**MALLIKARJUN** B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Baindla Shiva Kumar S/o Baindla Kistappa, age 32 years, Occ: Agri, R/o H.No. 714/A, Madhwar village, Marikal mandal, Narayanpet Dist., Applicant/Borrower గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

**SCHEDULE OF THE PROPERTY**

Old dilapidated house converted into open residential plot bearing H.No. 14-46/1, admeasuring 131.55 Sq. Yards., situated at Marikal village shivara, Marikal mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** others plot, **West:** GP CC Road, **North:** Anganwadi School, **South:** Pedda Cheruvu Kaluva & Land of Pogaku Chandrashekar

**MALLIKARJUN** B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Vadde Gangadhar S/o Vadde Basappa, age 48 years, Occ: Business, R/o 1-21/a, Abhangapur village, Narayanpet mandal, Narayanpet Dist., **Applicant/Borrower** Smt. Vadde Mallamma W/o Vadde Gangadhar, age 43 years, Occ: Housewife, R/o H.No.1-21/a, Abhangapur village, Narayanpet mandal, Narayanpet Dist. **Borrowers/Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

**SCHEDULE OF THE PROPERTY**

Residential open plot No.101 admeasuring 173.33 Sq. Yards., out of Sy.No.41, 42,43, 44 situated at Vallampalli village shivara, Utkoor mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** 20 Ft Road, **West:** Others Land, **North:** Plot No.102, **South:** Plot No. 103, 100

**MALLIKARJUN** B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నేను అనగా కాటేమోని తిరుపతమ్మ D/o రాఘవేందర్, గ్రా॥ నెక్కొండ, మం॥ జడ్చర్ల, జి॥ మహబూబ్‌నగర్, వాస్తవ్యులు స్వార్జితం కింద సంపాదించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున దయచేసి ఎవరికైన ఆక్షేపణలు గాని ఆరోపణలు గాని ఉన్న యెడల 7 రోజుల లోపు సంప్రదించగలరు, లేనిచో ఈ ఆస్తి ఎటువంటి వివాదాలు లేనిదిగా పరిగణించి మా క్లయింటు ముందుకు సాగుతారు.

**ఆస్తి వివరాలు:** గ్రా॥ జడ్చర్ల, జడ్చర్ల మం॥, మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో గల సర్వే నెం. 282 & 283, 350 చ॥గ॥ ప్లాటు కలదు. **హద్దులు: తూర్పు:** ఎం.డి. ఫారుఖ్ అలి గారి భూమి, **పడమర:** 25 ఫీట్ల రోడ్డు, **ఉత్తరం:** పార్ట్ ఆఫ్ ఓపన్ ప్లాట్, మిగత భాగం కె. రాఘవేందర్, **దక్షిణము:** పార్ట్ ఆఫ్ ఓపన్ ప్లాట్, మిగత భూమి

**రాజశేఖర్,** అడ్వకేట్, ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, మహబూబ్‌నగర్ జిల్లా. తెలంగాణ రాష్ట్రం. సెల్: 9849415189

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నేను అనగా శ్రీమతి సువర్ణ తండ్రి మున్యా, మాచారం తాండ, హేమాజిపూర్ గ్రా॥, బాలానగర్ మం॥, మహబూబ్‌నగర్ జిల్లా, వాస్తవ్యులు స్వార్జితం కింద సంపాదించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున దయచేసి ఎవరికైన ఆక్షేపణలు గాని ఆరోపణలు గాని ఉన్న యెడల 7 రోజుల లోపు సంప్రదించగలరు, లేనిచో ఈ ఆస్తి ఎటువంటి వివాదాలు లేనిదిగా పరిగణించి మా క్లయింటు ముందుకు సాగుతారు.

**ఆస్తి వివరాలు:** హేమాజిపూర్ గ్రామం, బాలానగర్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో గల సర్వే నెం. 249/6/1అ లో 363 చ॥గ॥ ప్లాటు కలదు. **హద్దులు: తూర్పు:** ఎల్. డీక్య గారి స్థలము, **పడమర:** ఎల్. రాజు గారి స్థలము, **ఉత్తరం:** 12-0 వెడల్పు రోడ్డు, **దక్షిణము:** ఎల్. రమేష్ గారి స్థలము

**రాజశేఖర్,** అడ్వకేట్, ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, మహబూబ్‌నగర్ జిల్లా. తెలంగాణ రాష్ట్రం. సెల్: 9849415189

**VIVEKANANDA COLLEGE OF COMPUTER SCIENCES (VKSD)**
Approved by AICTE, Recognized by Govt. of T.S. Affiliated to Palamuru University.
Shadnagar, Ranga Reddy (Dist) 509 216.
Tel: **9866958815, 9866957188**. Email: *vksd.pu@gmail.com*

Applications are invited from qualified & Experiences candidates for the following positions.

| Designation | Discipline |
|---|---|
| Associate Professor / Assistant Professor | MBA |

Qualification, experiences & Salary as per AICTE Norms. Eligible candidates can send their resume to the following Email: on **25-12-2023**.
Email: *vksd.pu@gmail.com*

**SECRETARY & CORRESPONDENT**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PASSPORT MISSING**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నేను అనగా **Mohd. Khader Mohiuddin S/o Mohd. Taqi Uddin**, R/o H.No: 6-4-92/5/A, Hanumanpura of మహబూబ్‌నగర్ నివాసిని, నా యొక్క పాస్‌పోర్ట్ మహబూబ్‌నగర్ ఏరియాలో మిస్ అయినది, నా యొక్క పాస్‌పోర్ట్ నెంబర్ **E8095967** గలది, పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికినచో నాకు తెలియజేగలరు.
**9396322047**

**WANTED**

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830. NT-314474

**EMI PLOTS**

★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434. NT-314492

**PLOT FOR SALE**

★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095 NT-320376

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified 4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777794